ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. యునైటెడ్ నేషన్స్ గుర్తించిన ఉగ్రవాద సంస్థలు , ఉగ్రవాదులపై తక్షణం చర్య తీసుకోవాలని భారత్ జపాన్ దేశాలు పిలుపునిచ్చాయి.
2. పంచాయతీ రాజ్ మంత్రుల జాతీయ సదస్సు ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుంది.
3. హిమాలయాలలో మంచు శివ లింగ క్షేత్రమైన అమర్ నాథ్ కు వార్షిక యాత్ర ఈరోజు ప్రారంభమవుతుంది.
4. FIFA వరల్డ్ కప్ ఫుట్ బాల్ టోర్నమెంట్ లో స్పెయిన్, బెల్జియం, అమెరికా, ఇంగ్లాండ్ రౌండ్ ఆఫ్ 16 కి చేరుకున్నాయి.

**INDIA JAPAN JOINT STATEMENT TERRORISM:**

పాకిస్తాన్ నుండి సాగుతున్న సరిహద్దు ఉగ్రవాదంతో సహా అన్ని రకాల ఉగ్రవాదాన్ని, హింసాత్మక తీవ్రవాదాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జపాన్ ప్రధానమంత్రి సనాయ్ తకైచి తీవ్రంగా ఖండించారు. భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర ఉమ్మడి ప్రకటనలో, గత ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ఇద్దరు నాయకులు తీవ్ర పదజాలంతో ఖండించారు. 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' గురించి ప్రస్తావించిన 2025 జూలై 29 నాటి యునైటెడ్ నేషన్స్ భద్రతా మండలి పర్యవేక్షణ బృందం నివేదికను కూడా వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే గత ఏడాది నవంబర్ 10న ఢిల్లీలో జరిగిన ఉగ్రవాద ఘాతుకాన్ని కూడా వారు తీవ్రంగా ఖండించారు. ఈ ఘోరమైన చర్యకు పాల్పడిన నిందితులను, నిర్వాహకులను, వారికి ఆర్థిక సహాయం అందించిన వారిని ఆలస్యం చేయకుండా చట్టం ముందు నిలబెట్టాలని భారత్, జపాన్ దేశాలు పిలుపునిచ్చాయి. అల్

ఖైదా, ఐసిస్/దాయిష్, లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ వాటి అనుబంధ సంస్థలతో సహా యునైటెడ్ నేషన్స్ నిషేధిత ఉగ్రవాద సమూహాలు, సంస్థలపై ఉమ్మడి చర్యలు తీసుకోవాలని మోదీ, తకైచి కోరారు. ఉగ్రవాదులకు ఇస్తున్న సురక్షిత స్థావరాలను నిర్మూలించడానికి, ఉగ్రవాద నిధుల సరఫరా మార్గాలను, అంతర్జాతీయ నేరాలతో వాటికున్న బంధాన్ని తుడిచిపెట్టడానికి, అలాగే ఉగ్రవాదుల సరిహద్దుల దాటి కదలికలను అడ్డుకోవడానికి దృఢమైన చర్యలు తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. క్వాడ్ కూటమి పరిధిలో జరుగుతున్న స్థిరమైన పురోగతిని వారు స్వాగతించారు

NSD

**INDIA JAPAN - ECONOMIC SECURITY:**

భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యానికి సంబంధించిన పునాది స్తంభాలలో ఒకటిగా ఆర్థిక భద్రత కు కల ప్రాధాన్యతను ఇరు దేశాలు పునరుద్ఘాటించాయి. ఆర్థిక భద్రతా సహకారంపై భారత్-జపాన్ సంయుక్త ప్రకటన జారీ చేస్తూ , ఈ ఆర్థిక భద్రతా భాగస్వామ్యం పరస్పర నమ్మకం, ఉమ్మడి విలువలు ఒకే రకమైన ప్రయోజనాలపై ఆధారపడి ఉందని, అలాగే ఇరు పక్షాల శ్రేయస్సు, భద్రత ఆర్థిక భవిష్యత్తులు ఒకదానితో ఒకటి లోతుగా ముడిపడి ఉన్నాయనే గుర్తింపుగా ఇది నిలుస్తుందని పేర్కొంది. ప్రపంచంలో సప్లయ్ చైన్ సరఫరా వ్యవస్థలపై అనిశ్చితి నెలకొన్న తరుణంలో భారత జపాన్ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు మరింత కీలకం అయ్యాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. 'ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో-పసిఫిక్' మహాసాగర్ కార్యక్రమాల మధ్య ఉన్న సమన్వయం, ఆర్థిక భద్రతా సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఇరు దేశాలకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఈ ప్రకటన స్పష్టం చేసింది.

NSD

**ECI - TRINAMOOL CONGRESS:**

ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు అథరైజ్డ్ సంతకందారుల విషయంలో పార్టీలో రెండు వర్గాలు చేస్తున్న పరస్పర వాదనలపై స్పందన తెలియజేయాలని

భారత ఎన్నికల సంఘం కోరింది. ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించిన కమిషన్, పార్టీ సంస్థాగత ఎన్నికలు అధీకృత సంతకందారుల విషయంలో ఇరు వర్గాలు లేవనెత్తిన వాదనలు, ప్రతివాదనలపై మమతా బెనర్జీతో పాటు పార్టీ నాయకుడు రితబ్రత బెనర్జీకి విడివిడిగా లేఖలు రాసినట్లు తెలిపింది. ఇరు వర్గాలు తమ సమాధానాలను సోమవారం సాయంత్రం 5.30 గంటలలోపు సమర్పించాలని కమిషన్ ఆదేశించింది. తృణమూల్ కాంగ్రెస్‌లో పార్టీ సంస్థాగత నిర్మాణం ఎన్నికల సంఘం ముందు పార్టీ తరఫున వ్యవహరించే అధికారానికి సంబంధించిన వివాదం నడుస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఇటువంటి వివాదాలు 'ఎన్నికల గుర్తుల నిబంధనల కింద పరిష్కరిస్తారు.

NSD

**PR MINISTER WORKSHOP:**

పదహారవ ఆర్థిక సంఘం సిఫార్సులపై చర్చించేందుకు కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రుల జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తోంది. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధ్యక్షతన, కేంద్ర సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్. పి. సింగ్ బఘేల్ సమక్షంలో ఈ వర్క్‌షాప్ జరగనుంది. ఈ వర్క్‌షాప్ సందర్భంగా, ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన వ్యయ విభాగం జారీ చేసిన 'పదహారవ ఆర్థిక సంఘం గ్రామీణ స్థానిక సంస్థల గ్రాంట్ల' అమలుకు సంబంధించిన కార్యాచరణ మార్గదర్శకాలపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. పంచాయతీ రాజ్ సంస్థలు తమ సొంత వనరుల ఆదాయాన్ని పెంపొందించుకోవడం ద్వారా వారి ఆర్థిక సుస్థిరతను బలోపేతం చేయడంపై ఈ వర్క్‌షాప్‌లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

NSD

**PAATIL - ETF GANGA MEETING:**

గంగా నది పునరుజ్జీవనం కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, పట్టణ స్థానిక సంస్థలు, శాస్త్రీయ సంస్థలు  స్థానిక సంఘాల మధ్య నిరంతర సమన్వయం అవసరమయ్యే

ఒక ఉమ్మడి జాతీయ బాధ్యత అని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి. ఆర్. పాటిల్ పునరుద్ఘాటించారు. గంగా నదిపై ఏర్పాటైన ఎంపవర్డ్ టాస్క్ ఫోర్స్ 19వ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. మురుగునీటి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, శుద్ధి చేసిన వ్యర్థ జలాల పునర్వినియోగాన్ని ప్రోత్సహించడం, చిత్తడి నేలలు, జీవవైవిధ్యాన్ని సంరక్షించడం ద్వారా 'అవిరల్  నిర్మల్ గంగ' విజన్‌ను ఉమ్మడిగా వేగవంతం చేయవచ్చని ఆయన నొక్కిచెప్పారు. ఈ సమావేశంలో 'నమామి గంగే' కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. సమావేశంలో భాగంగా, ఇప్పటివరకు 43 వేల కోట్ల రూపాయల కంటే ఎక్కువ అంచనా వ్యయంతో 524 ప్రాజెక్టులకు ఆమోదం తెలపగా, వాటిలో 363 ప్రాజెక్టులు పూర్తయినట్లు మంత్రి పాటిల్‌కు వివరించారు.

NSD

**AMARNATH YATRA:**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్, బాల్తాల్ రెండు మార్గాల ద్వారా వార్షిక శ్రీ అమర్‌నాథ్ యాత్ర ఈరోజు ప్రారంభం కానుంది. 57 రోజుల పాటు సాగే ఈ పవిత్ర తీర్థయాత్రలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది భక్తులు అమర్‌నాథ్ గుహాలయాన్ని సందర్శిస్తారని భావిస్తున్నారు. భక్తులు దాదాపు 3,888 మీటర్ల ఎత్తులో ఉన్న పవిత్ర అమర్‌నాథ్ గుహను సందర్శించి, శివుని అనుగ్రహాన్ని పొందేందుకు సహజసిద్ధంగా ఏర్పడే మంచు శివలింగాన్ని దర్శించుకోవడానికి ఈ పవిత్ర ప్రయాణాన్ని చేపడతారు. రక్షాబంధన్ పండుగ రోజైన ఆగస్టు 28న ఈ యాత్ర ముగుస్తుంది. కట్టుదిట్టమైన భద్రత నడుమ నిన్ననే మొదటి బ్యాచ్ భక్తులు అనంతనాగ్ జిల్లాలోని నున్వాన్, గందర్బల్ జిల్లాలోని బాల్తాల్ జంట బేస్ క్యాంపులకు చేరుకున్నారు. జమ్మూలోని భగవతీ నగర్ యాత్రీ నివాస్ నుండి నిన్న ఉదయం లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వీరి కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ మొదటి బ్యాచ్‌లో మొత్తం 4,822 మంది యాత్రికులు ఉండగా, వారిలో 2,510 మంది పహల్గామ్ మార్గం ద్వారా, 2,312 మంది బాల్తాల్ మార్గం ద్వారా ప్రయాణించనున్నారు.

NSD

**THAILAND - MONK KILLED:**
థాయిలాండ్‌లోని ఈశాన్య ముక్దహాన్ ప్రాంతంలో నిన్న ఒక తీర్థయాత్రలో ఉన్న బౌద్ధ భిక్షువుల బృందంపైకి 11 ఏళ్ల బాలుడు నడుపుతున్న పికప్ ట్రక్ దూసుకెళ్లడంతో తొమ్మిది మంది భిక్షువులు మరణించారు. ముక్దహాన్ ప్రాంతానికి చెందిన మొత్తం 35 మంది సాధువులు ఈ తీర్థయాత్రలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

NSD

**FIFA WORLD CUP:**
ఫిఫా ( FIFA) ప్రపంచ కప్‌లో, కాలిఫోర్నియాలోని ఇంగిల్‌వుడ్‌లో గల లాస్ ఏంజెల్స్ స్టేడియంలో జరిగిన రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో స్పెయిన్ 3-0 తేడాతో ఆస్ట్రియాను ఓడించి రౌండ్ ఆఫ్ 16 కు అర్హత సాధించింది. అంతకుముందు బెల్జియం, అమెరికా, ఇంగ్లాండ్ జట్లు రౌండ్ ఆఫ్ 16 కు చేరుకున్నాయి.

NSD

**INDIA - SL TOUR CRICKET:**
వచ్చే నెల 15 నుండి 27వ తేదీ వరకు శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రకటించింది. వచ్చే నెల 15 నుండి గాలే ఇంటర్నేషనల్ స్టేడియంలో తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుండగా, రెండవ టెస్ట్ మ్యాచ్ వచ్చే నెల 23 నుండి కొలంబోలోని సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనుంది. ఇదిలావుండగా, బుధవారం రాత్రి చెస్టర్-లీ-స్ట్రీట్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ఐదు మ్యాచ్‌ల టీ20 ఇంటర్నేషనల్ సిరీస్ మొదటి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. రెండవ టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్ రేపు మాంచెస్టర్‌లో జరగనుంది.

NSD

**CRICKET - WOMEN'S WORLD CUP:**
ఐసీసీ ( ICC) మహిళల టీ20 ప్రపంచ కప్‌లో, లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ మైదానంలో జరిగిన రెండవ సెమీఫైనల్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు 40 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను

ఓడించి, ఆస్ట్రేలియాతో టైటిల్ పోరుకు సిద్ధమైంది. ఆదివారం లార్డ్స్ క్రికెట్ మైదానంలో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

NSD

**INDIA JAPAN JOINT STATEMENT TERRORISM:**

Prime Minister Narendra Modi and his Japanese counterpart Sanae Takaichi have unequivocally and strongly condemned terrorism and violent extremism in all its forms and manifestations, including cross-border terrorism from Pakistan. In the India-Japan Annual Summit Joint Statement, both leaders condemned in the strongest terms the terrorist attack in Pahalgam, Jammu and Kashmir on 22nd April last year. They also noted the United Nations Security Council Monitoring Team Report of 29th July 2025 mentioning The Resistance Front (TRF). They also condemned in the strongest terms the terror incident in Delhi on 10th November last year. Both India and Japan called for the perpetrators, organizers, and financiers of this reprehensible act to be brought to justice without any delay. Mr Modi and Ms Takaichi also called for concerted actions against all UN-listed terrorist groups and entities, including Al Qaeda, ISIS/Daesh, Lashkar-e-Tayyiba (LeT), Jaish-e-Mohammad (JeM) and their proxies. They called for resolute actions to root out terrorist safe havens, eliminate terrorist financing channels and their nexus with transnational crime, and halt the cross-border movement of terrorists. The two Prime Ministers reiterated their commitment to advancing cooperation among like-minded countries towards the shared goal of a resilient and prosperous Indo-Pacific. They welcomed the steady progress under the Quad framework and reaffirmed their shared commitment to enhance practical cooperation.

**INDIA JAPAN - ECONOMIC SECURITY:**

India and Japan have reaffirmed their shared commitment to the salience of economic security as one of the foundational pillars of the India-Japan Special Strategic and Global Partnership. The India-Japan Joint Declaration on Economic Security Cooperation said, the economic security partnership is underpinned by mutual trust, shared values, and aligned interests and is a recognition that the prosperity, security, and economic futures of the two sides are deeply intertwined. It added that this declaration is a recognition that the synergy between the updated Free and Open Indo-Pacific and the Mutual and Holistic Advancement for Security and Growth across Regions (MAHASAGAR) initiative provides both sides with the required impetus to

furthering economic security cooperation. Both sides will strengthen bilateral cooperation in five key sectors, Semiconductor, Critical Minerals, Information and Communication Technology, Clean Energy, and Pharmaceuticals.

**ECI - TRINAMOOL CONGRESS:**

Election Commission of India (ECI) has sought responses from rival factions of All India Trinamool Congress (AITC) regarding competing claims about the party's organisational elections and authorised signatories. In a statement, the Commission said it has written separate letters to Mamata Banerjee and party leader Ritabrata Banerjee regarding the claims and counter claims by both factions with respect to organisational elections and authorised signatories of the AITC. The Commission said both sides have been directed to submit their responses by 5.30 pm on Monday. The development comes amid a dispute within the Trinamool Congress over the party's organisational structure and the authority to act on its behalf before the Election Commission. Such disputes are governed by the Election Symbols (Reservation and Allotment) Order, under which the Commission examines rival claims, supporting documents and submissions from the contending factions before taking a decision, where necessary. The ECI has not expressed any view on the merits of the rival claims and has sought written responses from both factions before proceeding further in the matter.

**PR MINISTER WORKSHOP:**

Ministry of Panchayati Raj will organize a National Workshop of State Panchayati Raj Ministers in New Delhi today to deliberate on the recommendations of the Sixteenth Finance Commission. The Workshop will be chaired by Union Minister of Panchayati Raj Rajiv Ranjan Singh (Lalan Singh) in the presence of Union Minister of State Prof. S. P. Singh Baghel. During the workshop, the discussions will focus on the Operational Guidelines for implementation of the Sixteenth Finance Commission Rural Local Body Grants, issued by the Department of Expenditure, Ministry of Finance. The Workshop will place special emphasis on strengthening the financial sustainability of Panchayati Raj Institutions through enhanced Own Source Revenue (OSR) mobilization. It will also provide a platform for States and Union Territories to share best practices, discuss implementation challenges and exchange practical strategies for effective

utilization of Finance Commission grants. The deliberations will focus on the provisions of the operational guidelines governing the release and utilization of Finance Commission grants, compliance requirements, grant release procedures, institutional preparedness and mechanisms for ensuring timely and effective utilization of funds by PRIs to strengthen fiscal decentralization across the country.

**PAATIL - ETF GANGA MEETING:**

Union Minister for Jal Shakti, C R Paatil today reiterated that the rejuvenation of River Ganga is a shared national responsibility requiring sustained collaboration among Central Ministries, State Governments, Urban Local Bodies, scientific institutions and local communities. The Minister said this while chairing the the 19th Meeting of the Empowered Task Force (ETF) on River Ganga. He emphasized that strengthening sewage infrastructure, promoting reuse of treated wastewater and conserving wetlands and biodiversity will collectively accelerate the vision of an Aviral and Nirmal Ganga., Mr Paatil was informed that 524 projects have been sanctioned so far at an estimated cost of over forty three thousand crore rupees, of which 363 projects have been completed.

**AMARNATH YATRA:**

The annual Shri Amarnath Yatra will begin today from both Pahalgam and Baltal routes in Jammu and Kashmir. Lakhs of devotees from across India are expected to undertake the sacred journey to the Amarnath cave shrine during the 57-day long pilgrimage. Pilgrims travel to the holy Amarnath Cave, located at an altitude of nearly 3,888 metres, to seek the blessings of Lord Shiva and witness the naturally formed ice Shivling. The Yatra will culminate on August 28, coinciding with the festival of Raksha Bandhan. The first batch of pilgrims reached the twin base camps at Nunwan in Anantnag district and Baltal in Ganderbal district yesterday under tight security. Their convoy was flagged off from Bhagwati Nagar Yatri Niwas in Jammu, by Lieutenant Governor Manoj Sinha yesterday morning. The first batch comprises 4,822 yatris.

**THAILAND - MONK KILLED:**

In Thailand, nine monks were killed yesterday when an 11-year-old boy crashed a pickup truck into a group of monks on a pilgrimage walk in northeastern Mukdahan province. Officials said a total of 35 monks from Mukdahan province were on the pilgrimage.

**FIFA WORLD CUP:**

In the FIFA World Cup, Spain defeated Austria 3-0 in their Round of 32 match at Los Angeles Stadium in Inglewood, California, to advance to the Round of 16. Earlier, Belgium, the United States, and England advanced to the Round of 16.

**INDIA - SL TOUR CRICKET:**

Board of Control for Cricket in India (BCCI) has announced the schedule for India's two-match Test series against Sri Lanka, to be played from the 15th to the 27th of next month. The opening Test will be held at the Galle International Stadium from the 15th of next month, while the second Test will be played at the Sinhalese Sports Club in Colombo from the 23rd of next month.. Meanwhile, the opening match of the five-match T20 International series against hosts England was abandoned due to rain at Chester-le-Street on Wednesday night. The second T20 International will be played in Manchester tomorrow.

**CRICKET - WOMEN'S WORLD CUP:**

In the ICC Women's T20 World Cup, hosts England defeated South Africa by 40 runs in the second semi-final at the Kennington Oval in London to set up a title clash with Australia. The World Cup final will be played between England and Australia at the iconic Lord's Cricket Ground on Sunday. Earlier, Australia booked their place in the final on Tuesday with an eight-wicket victory over the West Indies in the first semi-final in London.